# విశ్వాస శ్రేష్ఠత

عَن عُمَرَ بْنِ الْخَطَّابِ ﵁ قَالَ: لَمَّا كَانَ يَوْمُ خَيْبَرَ أَقْبَلَ نَفَرٌ مِنْ صَحَابَةِ النَّبِيِّ ﷺ فَقَالُوا: فُلَانٌ شَهِيدٌ فُلَانٌ شَهِيدٌ حَتَّى مَرُّوا عَلَى رَجُلٍ فَقَالُوا: فُلَانٌ شَهِيدٌ فَقَالَ رَسُولُ اللهِ ﷺ : **(كَلَّا إِنِّي رَأَيْتُهُ فِي النَّارِ فِي بُرْدَةٍ غَلَّهَا**

**أَوْ عَبَاءَةٍ)** ثُمَّ قَالَ رَسُولُ الله ﷺ: **(يَا ابْنَ الْخَطَّابِ اذْهَبْ فَنَادِ فِي النَّاسِ أَنَّهُ لَا يَدْخُلُ الْجَنَّةَ إِلَّا الْمُؤْمِنُونَ قَالَ فَخَرَجْتُ فَنَادَيْتُ أَلَا إِنَّهُ لَا يَدْخُلُ الْجَنَّةَ إِلَّا الْمُؤْمِنُونَ)**

33- ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః ఖైబర్ యుద్ధం జరిగిన రోజున కొందరు ప్రవక్త సహచరులు ఒక వ్యక్తిని ఉద్దేశించి "ఫలానా వ్యక్తి షహీద్" అని అన్నారు. మరో వ్యక్తి నుండి దాటుతూ "ఫలానా వ్యక్తి షహీద్" అని చెప్పారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః "**ఎంత మాత్రం కాదు. అతడు యుద్ధ ధనం నుండి దొంగలించిన దుప్పటి, లేదా చాదరు కారణంగా నేను అతడ్ని నరకంలో చూశాను**". మళ్ళీ ప్రవక్త ఇలా చెప్పారుః "**ఖత్తాబ్ కుమారుడా! వెళ్ళి ప్రజల్లో ఇలా ప్రకటన చేయిః స్వర్గంలో విశ్వాసులు తప్ప మరెవ్వరూ ప్రవేశించలేరు**". అయితే నేను వెళ్ళి "వినండీ! స్వర్గంలో విశ్వాసులు తప్ప మరెవ్వరూ ప్రవేశించ లేరు" అని ప్రకటన చేశాను.

*ఈ హదీసులోః*

ఈ చాటింపు ద్వారా ఉమర్ రజియల్లాహు అన్హు ఘనత తెలిసింది. లాభకరమైన విద్య ప్రజలకు అందజేయాలని తెలిసింది. బాధ్యత భారం దించుకొనుటకు, ప్రజల వద్ద మాకు తెలియదన్న సాకు మిగలకుండా, అజ్ఞానం తొలిగిపోవుటకు. పండితుడు మూల విద్యను, ముఖ్యమైన విషయాల్ని ముందు ప్రస్తావించాలి.

عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ رَسُولَ الله ﷺ سُئِلَ أَيُّ الْعَمَلِ أَفْضَلُ فَقَالَ: **(إِيمَانٌ بِالله وَرَسُولِهِ)** قِيلَ: ثُمَّ مَاذَا قَالَ: **(الْجِهَادُ فِي سَبِيلِ الله)** قِيلَ: ثُمَّ مَاذَا قَالَ: **(حَجٌّ مَبْرُورٌ)**.

34- అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "సత్కార్యాల్లో అతిశ్రేష్ఠమైనది ఏది" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక ప్రశ్న వచ్చింది. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం "**అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త** సల్లల్లాహు అలైహి వసల్లం**ను విశ్వసించుట**" అని చెప్పారు. మళ్ళీ ఏది? అని ప్రశ్న వచ్చినప్పుడు "**అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయుట**" అని జవాబిచ్చారు. ఆ తర్వాత ఏది? అని అడగ్గా "**అంగీకార-యోగ్యం పొందే హజ్**" అని సమాధానం ఇచ్చారు. (బుఖారి 26).

### *ఈ హదీసులోః*

విశ్వాసము (ఈమాన్) యొక్క శాఖలలో ఘనత పరంగా వ్యత్యాసం గలదు. విశ్వాసుల్లో ఘనత, వారి కర్మల ప్రకారం గలదు. కర్మలు విశ్వాసంలో లెక్కించబడవు అని వాదించే 'ముర్జియా' వర్గం యొక్క ఖండన ఇందులో ఉంది. ప్రశ్నించేవారిని బట్టి సమాధానం ఉంటుంది. అల్లాహ్, ఆయన ప్రవక్తపై విశ్వాసం లేనిది ఏ సత్కార్యమూ స్వీకరించబడదు. ఇందులో జిహాద్ ఘనత ఉంది. అది అల్లాహ్ సాన్నిధ్యం పొందే కార్యాల్లో గొప్ప కార్యం. శ్రేష్ఠమైన కార్యాల్లో పాపాలకు దూరంగా ఉండి చేసిన హజ్జె మబ్రూర్ కూడా ఉంది. అధిక విద్యభ్యాసన కోరికతో మరీమరి ప్రశ్న అడగడం మంచిదే కాని మీతిమీరడం మంచిది కాదు.